



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 7 అక్టోబర్ 2025 5 పేజీలు

# మీ సేవాలపై చర్యలేవి

## - 'మీసేవ సెంటర్'లో ఆగని అక్రమ వసూళ్ల దందా

## - పట్టించుకోని అధికారులు

**సూర్య కమ్మర్‌పల్లి**

మండలంలో మీసేవ నిర్వాహకుల అక్రమ వసూలు దందా అడ్డాగా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాలు అవినీతి అక్రమాలకు వేదికగా మారాయి. ఈ కేంద్రాల్లో అవినీతి జరుగుతుందని తెలిసినా స్థానికంగా ఉండే రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. దీంతో మీ సేవ నిర్వాహకుల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కమ్మర్‌పల్లి మండలంలోని 10 మీ సేవా నిర్వాహకులు అధిక వసూళ్లకు పాల్పడు తున్న అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుం టున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి, మీ సేవ నిర్వాహకులపై చర్యలు చేపడితే అధిక వసూళ్లకు పాల్పడరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2లో







# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

## - సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య- నవీపేట్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గల రఘుపతి రెడ్డి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలతో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాక సమీక్ష సమా వేశం నిర్వహించారు. అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యకర్తలకు ఎన్నికల వ్యూహాలపై పలు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచిం చారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ (మిగతా 2లో)



# మిల్లర్‌లు సీఎంఆర్ టార్గెట్‌ను పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమ వారము జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్ ఆధ్వర్యంలో సిఎంఆర్ రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశము ఐడిఓసిమీటింగ్ హాల్ ఐడిఓసి నిర్వహించి, ఖరీఫ్ 2024-25 సీజన్లలో బకాయి ఉన్న మిల్లర్లను గడువు తేదీ నవంబర్ 12లోగా సిఎంఆర్ పూర్తి చేయాలని, రోజు వారీ టార్గెట్ పూర్తి చేయాలని, ప్రతి మిల్లును ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ప్రారంభం అయిన ఖరీఫ్ -2025-26 సీజన్‌కి దాన్యం సేకరణకుకి గాను మిల్లుకు కేటాయించిన దన్యాన్ని దించుకొని వెంటేనే ట్రక్‌చిట్‌ని పిపిసి సెంటర్ ఇంచార్జీలకు ఇవ్వాలని, మిల్లర్ అక్నాలెడ్జ్ మెంట్ చేయాలని, ఇందువలన రైతుకు త్వరగా డబ్బులు ఖాతాలో జమ అవుతాయని మిల్లర్లకు ఆదేశిం చారు. ఇట్టి సమీక్ష సమావేశములో జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు), ఎఫ్ సి ఐ డిపో మేనేజర్, నిజామా బాద్ జిల్లా సివిల్ సప్లై అధికారి జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరి ంచుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటది వెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన వర్ని తహసిల్దార్ కార్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష జరిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్‌లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు. క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర (మిగతా 2లో)



# మీ సేవాలపై చర్యలేవీ




**సూర్య కమ్మర్‌పల్లి**

**- ఇదంతా మామూలే..**

మీసేవ కేంద్రాల అక్రమ వసూలు అధికారుల దృష్టిలో ఇదంతా మామూలేగా అన్నట్లు ఉంది. అందువల్లే అవినీతి జరుగుతున్న వారు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మీసేవ కేంద్రాల నిర్వాహకులు వివిధ పనుల కోసం వచ్చే ప్రజల దగ్గర రశీదు మీద ఉన్న ధర కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇతర వినియోగదారుల పనులను పక్కన పెట్టి దళారుల పనులను ముందుగా చేస్తున్నారు. అంతే కాకుండా రాష్ట్ర, కేంద్ర పథకాల్లోని ఆసరాగా తీసుకొని ప్రజల నుంచి డబ్బులు కాజేస్తున్నారు.

**- మీసేవా కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువు**

మీసేవా కేంద్రాల పై అధికారుల తనిఖీలు చేయడం లేదు.తనిఖీలు చేసిన నామమాత్రపు తనిఖీ నిర్వహించి పై స్థాయి అధికారులకు నివేదిక పంపిస్తున్నారు.తద్వారా జిల్లా స్థాయి అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.సెప్టెంబర్ 16 మండల కేంద్రంలని 3 మీసేవ కేంద్రాలను తనిఖీలు నిర్వహించి నివేదిక జిల్లా అధికారులకు పంపించినట్లు తాసిల్దార్ తెలిపారు. నివేదిక పంపించి 20 రోజులు కావస్తున్న ఇప్పటివరకు జిల్లా స్థాయి అధికారుల నుండి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. దీని వెనక రెవెన్యూ అధికారుల హస్తమున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. మీసేవ కేంద్రాలు అనుమతులు ఒకరి పేరు ఉండగా నిర్వహించేది మరొకరు.. కొన్ని కేంద్రాల్లో అయితే శిక్షణ లేని వారిని నియమించుకోవడంతో దరఖాస్తుల్లో తప్పులు ఉంటున్నాయి. యజ మానులకు బదులు ఇతరులు నిర్వహిస్తుండటంతో సేవల ధరల పట్టికను అనుసరించడం లేదు. మీ సేవ అవినీతి పై దృష్టి సారిస్తే అనేక అవినీతి అక్రమాలు బహిర్గతమవుతాయి. ఆధార్ నమోదు సౌకర్యం ఉన్న మీసేవా కేంద్రాల్లోనూ ఇదే తంతు కొనసాగుతుంది. మీసేవ కేంద్రాల్లో దందాలను అరికట్టి సంక్రమంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## ప్రైవేట్ బస్సు బోల్తా పలువురికి గాయాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది**

ఈ మధ్య కాలంలో కురిసిన భారీ వర్షాలతో రహదారులు తీవ్ర కోతకు గురి కావడంతో వరద ధాటికి జాతీయ రహదారి పై రోడ్డు కోతకు గురి కావడంతో ఓ ప్రైవేట్ బస్సు బోల్తా పడిన ఘటన సోమవారం కామారెడ్డి పట్టణ శివారులోని సిరిసిల్ల రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుల కథనం ప్రకారం. కామారెడ్డి పట్టణ శివారులోని సిరిసిల్ల బైపాస్ రోడ్డు జాతీయ రహదారిపై అదుపు తప్పి ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. బస్సు బోల్తాపడిన ఘటన స్థలంలో ఇటీవల వర్షాలకు రహదారి కోతకు గురైంది. దాంతో రోడ్డు ఘటన స్థలంలోపక్కన ఓ గుంతలో బస్సు బోల్తా పడింది. అయితే ఆ బస్సు నాగపూర్ నుంచి హైదరాబాద్ కు వెళ్తాంది. ప్రమాదం సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. బాధితులను వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం108 లో ఆసుపత్రికి తరలించారు. కామారెడ్డి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాకలెక్టర్ ను కలసిన డిఆర్ఓ గా సిహెచ్ మధుమోహన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా రెవెన్యూ అధికారిగా నూతనంగా నియామకమైన సిహెచ్. మధుమోహన్ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్‌తో కలిసి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలబోకెను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేసి జిల్లాలో అగ్రభ పనిచేసి జిల్లాను అగ్రభాగాన ఉంచాలి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారులతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో అత్యవసర సమావేశానికి సోమవారం రోజున హాజరైన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకత్వంపై బీజేపీ రాష్ట్ర కార్యలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుపై విరుచుకుపడ్డ బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో బీజేపీ పార్టీ పరిస్థితి అధ్వానంగా ఉందని రాష్ట్ర నాయకులు పార్టీ ఆఫీసులో కూర్చొని కార్యక్ర మాలు డిసైడ్ చేస్తారు. అదేవిధంగా రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయా ల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు నిరాశని స్పృహలతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆఫీసుల్లో కార్యక్రమాలకు రావడమే మా పనా?ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయ లోపం ఏర్పడింది. ఎంపీలు, ఎమ్మెల్సీలు కనీసం కలిసి కూర్చోవడం లేదు.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని – కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి రాష్ట్ర నాయకత్వాన్ని నిలదీశారు. ఈ సమావేశంలో బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా అసైన్డ్, భూదాన్, ప్రభుత్వ భూముల సర్వే

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




జిల్లాలోని ఆయా మండలాలో గల అసైన్డ్ భూములు, భూదాన్, ప్రభుత్వ భూముల సర్వేను పక్కాగా జరిపించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, అన్ని మండలాల తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా అసైన్డ్, భూదాన్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సర్వేయర్లచే పక్కాగా సర్వే జరిపించి, విస్తీర్ణం, హద్దులు, సర్వే నెంబర్ తదితర సమగ్ర వివరాలను సేకరించాలని, జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రామాల వారీగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో సేకరించిన దరఖాస్తుల కంటే ముందు ఆన్లైన్‌లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆర్జీలను ఆయా మాడ్యుల్స్ లో విభజించిన నేపధ్యంలో, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జంపాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలిస్తూ, రెవెన్యూ రికార్డులతో సరిపోల్చుకుని పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం గ్రామ పాలన అధికారుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఆర్డీఓ రాజేంద్రకుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, అన్ని మండలాల తహసిల్దార్లు, సర్వేయర్లు, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో విద్యుత్ సమస్య పరిష్కరించాలని డిఈ కి వినతి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని తాండూర్, కిచన్న పేట్, అక్కంపల్లి గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తాండూరు గ్రామస్తులు విద్యుత్ శాఖ ఎల్లారెడ్డి డివిజన్ డిఈ ఈ విజయ సారథి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు నాయకుడు చిన్నపట్లోళ్ల నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ గ్రామంలో ఇందిరానగర్ కాలనీ, బుడగజంగం కాలనీలకు సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో లోవోల్టేజ్ సమస్యతో విద్యుత్ సరఫరా సక్రమంగా జరగక పోవడంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ మూడు గ్రామాలలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి 25 కెవి. ట్రాన్స్ ఫార్మర్ లను ను బిగించాలని కోరారు. అలాగే తాండూరు 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ లో వ్యవసాయ వినియోగానికి, తాండూరు, కిచ్చన్నపేట్, అక్కంపల్లి గ్రామాలలో గృహవసరాలకు విద్యుత్ వినియోగానికి కలిపి ఒకే ఫీడర్ ఉండడం వల్ల ఏచిన్న సమస్య వచ్చిన సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరాను నిలిపివేయాల్సి వస్తుందన్నారు. సబ్ స్టేషన్‌లో తాండూరు, కిచ్చన్నపేట్, అక్కంపల్లి గ్రామాల గృహవసరాలకు కోసం ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేస్తే సమస్య తీరుతుందని, వెంటనే ఈ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డి ఈ ని కోరినట్లు ఆయన తెలిపారు. డిఈ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తుమ్మల పండరి, సాయిలు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

(మొదటి పేజి తరువాయి)

పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపినారు. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించాలని నాయకులకు ఆదేశించినట్లు తెలిపారు. సరైన అభ్యర్థులను ఎంపిక చేసే బాధ్యత అధిష్టానం పై కలదని అన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థికి గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు గ్రూపులు రాజకీయాలు, విభేదాలకు పోకుండా అందరి సహాయ సహకారాలు అందించి గెలిపించుకోవాలని సూచించారు. అంతకు ముందు నవీపేట్, మహంతం, హనుమాన్ ఫారం గ్రామాలకు చెందిన కొంతమంది ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులతో పాటు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఒకింత జాప్యం జరుగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రెండు నెలలుగా దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## వైన్ షాప్ టెండర్లలో కొత్త వారికి అవకాశం కల్పించాలి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలో గల 49 వైన్ షాపులకు నోటిఫికేషన్ విడుదలైంది. టెండర్లు వేస్తున్నారు. గత మూడు నాలుగు సంవత్సరాల నుండి ఇద్దరు ముగ్గురు వ్యక్తులదే పెత్తనంగా మారి ఎక్కువ మొత్తంలో షాపులను దక్కించుకుంటున్నారని, ఎస్సీ రిజర్వుడు షాపు లలో కూడా బినామీ పేర్లతో వేయించి, ఆ షాపులను కూడా తమ వశం చేసుకుంటున్నారని, దీన్ని కొందరు పెద్ద వ్యాపారంగా మలుచుకున్నారు. వీరి వల్ల కొత్త వారికి అవకాశాలు రాలేకపోతున్నాయి. గత మూడు నాలుగు సంవత్సరాలుగా వరుసగా టెండర్లు వేసి వైన్ షాపులను దక్కించుకుంటున్న వారిని ఈసారి టెండర్లు వేయించకుండా ఆపి, కొత్తవారికి అవకాశం ఇవ్వాలని, కొత్తవారికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ తరపున కామారెడ్డి ప్రజావాణిలో కలెక్టరేట్లో ఏవో గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెజ్జంకి బాల్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి స్వామి పాల్గొన్నారు.

## భార్యా కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**



భార్య కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం తెల్లవారుజామున మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీబీపేట్ మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన స్వామికి మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన శిరీషతో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరగగా భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా గత సంవత్సరం నుండి శిరీష తల్లిగారి ఇంటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో స్వామి జీవితం పై విరక్తి చెంది చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతునికి భార్య, కూతురు ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం

**- యు ఎస్ ఎఫ్ ఐ. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధార్థ నాగరాజు - జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

యుఎస్ఎఫ్ఐ కామారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా. నాగల సతీష్. కందుకూరి మధు. సహాయ కార్యదర్శిగా మహేష్ ఉపాధ్యక్షులుగా. నందు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు. యుఎస్ఎఫ్ఐ కామారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా. నాగల సతీష్. కందుకూరి మధు. సహాయ కార్యదర్శిగా మహేష్ ఉపాధ్యక్షులుగా. నందు సోమవారం రోజున యూఎస్ఎఫ్ఐ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులను యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధాల నాగరాజు ఆధ్వర్యంలో పత్రిక సమావేశంలో ప్రకటించడం జరిగింది.. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధార నాగరాజు. మాట్లాడుతూ విద్యారంగా



సమస్యల పరిష్కారం కొరకు యుఎస్ఎఫ్ఐ నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహించడాన్ని చూస్తూ అనేకమంది విద్యార్థులు యువకులు, ఆకర్షితులై యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పనిచేయడం కొరకు ముందుకు వస్తున్నారని అన్నారు. అలాగే యూఎస్ఎఫ్ఐ భగత్ సింగ్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంపొందిస్తూ, సామాజిక సమస్యల పట్ల అవగాహన కలిగిస్తూ, ఒక అత్యున్నతమైన సమాజ నిర్మాణం కొరకు విద్యార్థుల్ని,యువకులను, ప్రజలను తయారు చేస్తుందని అన్నారు.అలాగే కామారెడ్డి నగరంలో అనేక సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ విద్యా సంస్థలు అనేకమంది మేధావులను సమాజానికి అందించిన ఘనత గల జిల్లా అని, అన్నారు అనేక విద్యారంగా సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న పట్టించుకునే నాధుడే కరువ య్యాడని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి పోరాట మార్గమే సరైందని, నూతనంగా ఏర్పడిన కామారెడ్డి. కమిటీ, ఆ రకమైనటువంటి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు నాగల సతీష్, కందుకూరి మధు కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దేవర నందు. తోట నరేష్. మహేష్. నర్సింలు. నరేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్స్ పొందిన విద్యార్థులు వెంటనే సీటు పొందాలి

**- కళాశాల ప్రిన్సిపల్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సిపి గెట్ ( PG) మొదటి సంవత్సరం ఫస్ట్ పేజ్ లో వివిధ సబ్జెక్టుల్లో ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సీట్ పొందిన విద్యార్థులు , కళాశాలకు వచ్చి అడ్మిషన్ పొందగలరని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీటు పొందిన మొదటి విడతకు ఈనెల ఎనిమిదో తారీకు చివరి తేదీ అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు.

## జూనియర్ పరుగు పందెంలో విద్యార్థిని ప్రతిభ

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని మధుప్రియ పరుగు పందెం జూనియర్ కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. సోమవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో నిర్వహించిన మూడు కిలోమీటర్ల పరుగు పందెం పోటీలలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పీజీ సోషల్ వర్క్ విద్యార్థులకు బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఖాళీల సంఖ్య రెండు పోస్టులు ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు సోషల్ వర్క్ సబ్జెక్టులో 55% మార్కులతో పీజీ పాసై ఉండాలి. (ఎస్సీ/ఎస్టీలకు కనీసం 50 శాతం ఉండాలి) పిహెచ్. డి./ నెట్/ సెట్/ బోధనానుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎంపిక ప్రక్రియ కళాశాల విద్యా కమీషనర్ నిబంధనల ప్రకారం జరుగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 8 తారీకు వరకు సాయంత్రం 4 గంటల లోపు తమ దరఖాస్తులు కళాశాల పనివేళల్లో కార్యాలయము యందు అందజేయాలి.ఇంటర్వ్యూలు ఈనెల 9 తారీకున ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి (స్వయం ప్రతిపత్తి) నందు నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా.కె. విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్సిసి విద్యార్థులతో...రాశి వనంలో క్లీన్ అండ్ గ్రీన్

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను ఆనుకొని ఉన్నటువంటి రాశి వనంలో సోమవారం రోజు న ఎన్సిసి విద్యార్థులతో ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ ఆకుల శ్రీనివాస్ మరియు కళాశాల సిబ్బంది కలిసి పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా రాసి వనంలో కలుపు మొక్కలను తొలగించి క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులకు రాసి వనం సభ్యులు అభినందనలు తెలియజేశారు, ఇలాగే వారంలో ఒకసారి ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ కళాశాల విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంలో పాల్గొని కాలేజీకి సంబం ధించిన చుట్టూ ప్రాంతమంతా క్లీన్ అండ్ గ్రీన్ చేయాలని కాలేజీ ప్రిన్సి పాల్ గారిని కోరారు.

## భార్యా కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**



భార్య కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం తెల్లవారుజామున మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీబీపేట్ మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన స్వామికి మండలం లోని మల్లుపల్లి గ్రామానికి చెందిన శిరీషతో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరగగా భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా గత సంవత్సరం నుండి శిరీష తల్లిగారి ఇంటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో స్వామి జీవితం పై విరక్తి చెంది చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతునికి భార్య, కూతురు ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి పాల్గొన్న తాసిల్దార్, ప్రేమ్ కుమార్

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఐకెపి గ్రామ సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ ప్రేమ్ కుమార్ ఎంపీడీవో ప్రకాష్ ఏపిఎం రామనారాయణ గౌడ్ లు, వ్యవసాయ, శాఖ అధికారులతో గ్రామ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం అనంతరం తాసిల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, రైతులు తమ, వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యమును, విక్రయించాలని అన్నారు. తరుగు పేరిట దళారులు రైతులను మోసం చేస్తారని అనవసరంగా రైతులు మోసపోకుండా ఆరుగాలం చేసిన పంటను దళారుల చేతిలో నష్టపోకుండా ఉండడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని తాసిల్దార్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం సభ్యులు వ్యవసాయ విస్తీర్ణ అధికారి రవి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలను సమన్వయంతో పూర్తి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆరోగ్య కార్యక్రమాలను ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వ యంతో కలిసి పూర్తిచేయాలని, మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆశ డే ను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో 100% ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని, ప్రమాదకర టీబి, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని, చిన్నారులకు సరైన సమయంలో టీకాలు ఇప్పించాలని వివరించారు. అంతకుముందు అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, వైద్యులు దివ్య, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, సూపర్వైజర్లు రాజమణి, సువర్ణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయానికి స్టీల్ టేబుళ్లు అందజేత

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని కోటగల్లీలో భక్తుల విశ్వాసానికి నిలయంగా వెలసిన శ్రీ కోట దుర్గ మాత ఆలయంకు సోమవారం గజ్జల పల్లవి సురేందర్ దంపతులు రెండు స్టీల్ టేబుల్‌లను భక్తి శ్రద్ధలతో అందించారు.అమ్మవారి సేవలో భాగంగా తమ వంతు సాయం అందజేసిన వీరిని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. భక్తి భావంతో దానం చేసిన వీరికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని ప్రార్థించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతర భక్తుల కు స్ఫూర్తిదాయకమని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## వడ్డెర ఓబన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. సోమవారం వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, నాయకులు ఒడ్డేపు శశి, రవి, పైతరి స్వామి, వడ్డెర సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎల్ఐసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం

**సూర్య కామారెడ్డి టౌన్**




భారతీయ జీవితబీమా (ఎల్ఐసీ) కామారెడ్డి శాఖ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్.రమేష్, ఉపాధ్యక్షులుగా ఎండీ. నయిమోద్దీన్, కార్యదర్శిగా కే. నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులుగా టి.నవితేజ, కే. నర్సింలు, కోశాధికారిగా కే. భరత్, కార్యవర్గసభ్యులుగా జే.సంజయ్ కుమార్, కే.దామోదర్, కే.రాములు, పి.వెంకటరాజం, సిహెచ్.విజయ్ కుమార్, కే.ఆశిష్ కుమార్ లు ఎన్నికయ్యారు, వీరికి పలువురు ఎల్ఐసి సిబ్బంది ఏజెంట్లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆ చెరువుకు శాశ్వత మరమత్తులు చేయించండి. సారు

**- ఇసుక బస్తాలతో గండి నీ పూడ్చివేసిన వరద తాకిడికి కొట్టుకపోయిన ఇసుక బస్తాలు...!**

**- చెరువు కింద 500 ఎకరాలకు సాగునీరు అందించే పెద్ద చెరువు**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న పెద్ద చెరువు మొన్న కురిసిన భారీ వర్షాల కు కట్ట తెగి నీరంతా దిగువకు వెళ్ళిపోయి చాలామంది రైతుల పంటలు ఇసుక మేటల పెట్టి, తీవ్ర నష్టం జరిగింది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో, 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువు గండి పుడ్చుడానికి ఇసుక బస్తాలు , గన్ని బ్యాగుల్లో మట్టినిప్పి కట్టకు అడ్డంగా వేసి మట్టిని పోసి పుడిచివేశారు , ఆదివారం, సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి భారీ వరద రావడంతో భారీ వరదకు కురుస్తున్న వర్షాలకు తాత్కాలికంగా పోసిన ఇసుక బస్తాల, తో పుడిచి వేసిన కట్ట కొట్టుకుపోయి మళ్లీ గండి పడింది ,అని గ్రామస్తులు పేర్కొన్నారు. తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం చేసి రైతులను కాపాడాలని ఆ గ్రామస్తులు అధికారులను నాయకులను వేడుకుంటున్నారు. వందల ఎకరాల్లో ఉన్న పెద్ద



చెరువు సుమారు,20,వేల క్యూసెక్కుల వరకు నీరు నిలువ ఉంటుందని ఆ చెరువు మండలం లోని రెండవ చెరువని ,చెరువుకు తిమ్మాపూర్ ప్రాంతంలో ఉన్న దట్టమైన అడవి నుండి భారీ వరద ఆ చెరువులోకి చేరి చెరువు నిండుతుందని భారీ వరదకు కట్ట ఆగాలంటే శాశ్వత పరిష్కారం తప్పనిసరిగా చేయాలని ఆ గ్రామస్తులు పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారులు శాశ్వత పరిష్కార నిమిత్తం పనులు చేపట్టాలని అధికారులను కోరారు నీటిపారుదల శాఖ డిప్యూటీ ఇంజనీర్, వెంకటేశ్వర్లు, వివరణ కోరగా, చెరువుకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టామని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. గుత్తేదారుకు పనులు పూర్తయ్యే వరకు ఎటువంటి బిల్లులు చెల్లించేది లేదని తాత్కాలిక మరమత్తులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేయవలసి ఉంటుందని అనవసరంగా రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని కొందరు , తాత్కాలిక మరమత్తు పనులు ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం పనులు జరుగుతు న్నాయని తెలిపారు. గుత్తేదారి యంత్రాలు జెసిపి ట్రాక్టర్లు వంటి యంత్రాలు అక్కడే ఉన్నాయని వరద ఎగవన ఉన్న గట్టు నుండి ఉధృతంగా రావడంతో సాండ్ బ్యాగులతో అడ్డుగా వేసిన కట్ట కొట్టుకపోవడం జరిగిందని నెల రోజుల క్రితం కురిసిన వర్షంలో వచ్చినంత వరద చెరువులోకి చేరడంతో కట్ట ఆగలేక కొట్టుకపో యిందని తెలిపారు. శాశ్వతంగా చెరువు కట్టకు మరమ్మత్తులు చేయించే దిశగా పనులు పై అధికారుల ఆదేశానుసారం చేపడతామని నీటిపారుదల శాఖ డిప్యూటీ ఇంజనీర్ వెంకటే శ్వర్ల తో పాటు నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రాజేష్ బాబు, మరియు నీటిపారుదల శాఖ సిబ్బంది ఉన్నారు.

## డీఎస్పీగా ఎంపికైనవల్లెపు మౌనికకు ఘన సన్మానం

**సూర్య బాన్సువాడ రూరల్**



గ్రూప్-1 ద్వారా డీఎస్పీగా నియామకం పొందిన వడ్డెర సమాజానికి చెందిన వల్లెపు మౌనికను ఆమె స్వగ్రామమైన మల్లంపల్లిలో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యం లో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడకు చెందిన జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, రాష్ట్రఅధ్యక్షుడు వల్లెపు శివ కుమార్,గౌరవ అధ్యక్షుడు రూపాని లోకనాథం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ ,తల్లిదండ్రుల కష్టాన్ని చూసి పెరిగిన మౌనిక ఎంతో శ్రమించి, ఇష్టంగా చదువుకొని డీఎస్పీగా నియామకం పొందడం వడ్డెర సమాజానికే గర్వకారణమన్నారు. చదువుతోనే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవ చ్చని మౌనిక నిరూపించిందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్య అందించేందుకు కృషి చేయాల నీ, పిల్లలు కూడా తల్లిదండ్రుల ఆశయా లకు అను గుణంగా కష్టపడి చదివి,మౌనికలా సమాజంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు.వడ్డెర కులంలో పుట్టిన ఆణిముత్యం వల్లెపు మౌనిక అని పిట్ల శ్రీధర్ కొనియాడారు.కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల భవాని, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాస్ రవి, గ్రేటర్ మహిళా అధ్యక్షు రాలు మక్కల ధనలక్ష్మి, పిట్ల గోపాల్, శివరాత్రి ఎల్లయ్య, వల్లెపు చంద్రశేఖర్, ఉప్పుతోల్ల కోటి,తురక వీరబాబు, ములుగు జిల్లా అధ్యక్షుడు గండికోట వెంకటస్వామి తదితరులు పాల్గొని, మౌనికకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుండి వడ్డెర సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మౌనిక విజయాన్ని పురస్క రించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

**-ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఎంపీడీవో నరేష్ రైతులకు సూచించారు.అయన సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలోని గ్రామ సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వరి దాన్యానికి మంచి గిట్టుబాటు ధర అందిస్తుందన్నారు.వరి ఏ గ్రేడ్ రకానికి క్వింటాలికి 2389 రూపాయలు,వరి సాధారణ రకానికి క్వింటాలికి 2369 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందాన్నారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రల్లోనే వరి దాన్యాన్ని విక్రహించాలన్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందాన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం వినోద్,పంచాయతి కార్యదర్శి శ్రావణ్ కుమార్,సీసీలు గంగరాజు, మన్సూర్ ఖాన్,గ్రామ సంఘం అధ్యక్షలు, వివోఏలు,రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన వినయ్ రెడ్డి

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం లో పరామర్శించారు. గత నెల 29 న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్నప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సోమవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శి ంచారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఆర్మూర్ ఎ ఎం సీ చైర్మన్ సాయి బాబా గౌడ్, కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, అశోక్ భూపేందర్, నటరాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య- బిక్కనూర్**




స్థానిక సంస్థల ఎన్నికలను ప్రొసీడింగ్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ప్రొసీడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఎన్నికలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగిం చుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమ ంలో మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య

**సూర్య రెంజల్**

జీవితంపై విరక్తి చెంది ఒకరు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండల కేంద్రానికి చెందిన సింగ సాయిలు (41) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య గత మార్చి నెలలో చనిపోవడంతో మానసికంగా కృంగిపోతూ, జీవితంపై విరక్తి చెంది, కిరాయి ఉన్న ఇంట్లోనీ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తండ్రి సింగ చిన్న లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు శిక్షణ

**సూర్య బోధన్**




స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పోలింగ్ అధికారులకు సోమవారం శిక్షణ ఇచ్చారు. బోధన్, ఎడపల్లి, రెంజల్, సాలూర మండలాల పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల నిర్వహణ తీసుకోవలిసిన ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య బోధన్**



సాలురా మండలం మంధర్నా నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సోమవారం బోధన్ తహసీల్దార్ విట్టల్ లోని బాబాగార్డెన్ వద్ద పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్ ను తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఇసుక అక్రమ రవాణాను బోధన్ మండలంలో కట్టడి చేసిన సాలురా మండలం నుంచి మాత్రం అధికారులు కట్టడి చేయలేక పోతున్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ విట్టల్ హెచ్చరించారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్**


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం అర్జిలు మొత్తం 60 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకు ండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీపై సంతకాల సేకరణ


**సూర్య,బీర్కూర్.**



దేశంలో జరుగుతున్నటువంటి ఓట్ చోరీపై సంతకాల సేకరణ చేపడుతున్నామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిన శంకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేశంలో జరుగుతున్నటువంటి పరిణామాలను తెలియజేయాలని ఆయన తెలిపారు. దేశంలో ఎన్నో ఓట్లను చోరీ చేయడం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సంతకాల సేకరణ చేపట్టి భారత ఎన్నికల సంఘానికి అందజేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రఘు, కాంత్ రెడ్డి, కాశిరాం, సందీప్, ఆరీఫ్, లాయక్ తదితరులు ఉన్నారు.

## ఆటో బోల్తా.. పలువురికి తీవ్ర గాయాలు

**సూర్య బాన్సువాడ రూరల్**



వేగంగా వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో పలువురికి తీవ్ర గాయాలు అయిన ఘటన సోమవారం సాయంత్రం బాన్సువాడలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బిచ్కుంద నుంచి ఆటోలో పదిమంది బాన్సువాడకు వస్తున్న క్రమంలో తాడ్కోల్ శివారులో అదుపు తప్పి బోల్తా పడింది. ప్రయాణికు లతో పాటు ఆటో పైన ఐరన్ సలాకాలు తరలిస్తుండ డంతో అధికలోడుతో అదుపు తప్పి బోల్తా పడింది.ఆటోలో ఉన్న ఇద్దరికీ తలకు,కాళ్లకు బలమైన గాయాలు కావడంతో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.మరికొందరు బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆటోలో ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తున్నారు.

# ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతల తప్పుడు ఆరోపణలు

**- మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య.**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య , కాంగ్రెస్ మండల నాయకులు, మాట్లాడుతూ , బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండగా భారీ వర్షాల కారణంగా మంజీరా వరద నీటి వల్ల మండలంలోని వివిధ గ్రామాల్లో పంటలు నీట మునిగి రైతులకు పంట నష్టం జరిగినా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందించలేదని, రైతులను ఆదుకోలేదని ఆరోపించారు.గత 50 సంవత్సరాల్లో రాని వరదలు ఈసారి భారీ వర్షాల కారణంగా మంజీరా నది వరదల వల్ల మండలంలో పంటలు నీట మునిగాయన్నారు. దీంతో



రైతులకు నష్టం వాటిల్లిందని తెలిపారు . మండలంలో 14 గ్రామాలలో పంటలు నీట మునిగాయని 2,663 మంది రైతులకు చెందిన 2,835 ఎకరాలలో పంటలు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారని, నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. భారీ వర్షాల కారణంగా , వరదల కారణంగా జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లడంతో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో పర్యటించారని, వరద బాధితులను,పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు ఆదివారం నాగిరెడ్డిపేట్ లో పర్యటించి భారీ వర్షాల కారణంగా పంటలు ముంపుకు గురై రైతులు నష్టపోతే ముఖ్యమంత్రి రైతులను ఆదుకోవడం లేదనడం సరైంది కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తుందన్నారు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులను మంజూరు, రైతుల రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సంజీవులు, ఇమామ్, సాయగౌడ్, శివకుమార్, గంపల వెంకయ్య, షాహిద్ పాషా, బంద బాబు, రవీందర్ రెడ్డి, విఠల్, ప్రభు గౌడ్, సాయిలు, గణేష్, ఆరిఫ్,తదితరులు పాల్గొన్నారు.

## ఫసల్ భీమా అమలు చేయనందున రైతులకు తీవ్ర నష్టం

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్ మోహన్ రెడ్డి**

**సూర్య, నాగిరెడ్డి పేట్,**



ప్రభుత్వం రైతుల కోసం ఫసల్ భీమ పథకం అమలు చేయకపోవడంతోనే ఇటీవల కురిసిన భారీ వర్షాలతో, వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు తీవ్ర అన్యాయం జరిగి నష్టం వాటిల్లిందని జిల్లా బీజేపీ పార్టీ ఉపాధ్యక్షుడు రాజ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా నాగిరెడ్డిపేట మండలంలో మంజీరా వరద నీటి వల్ల అత్యధిక శాతం వరి పంటలు వరద నీటిలో ముంపుకు గురయ్యాయన్నారు. మంజీరా వరద నీటిలో మండలంలోని వివిధ గ్రామాల్లోని పంటలు నెల రోజులకు పైగా నీట మునిగి ఉండటంతో వేలాది ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు, రైతులకు తీవ్ర నష్టం వాటిలిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఫసల్ భీమ అమలు చేసి ఉంటే మండలంలో వరదలతో ముంపుకు గురై పంటలు నష్టపోయిన రైతులకు భీమా సౌకర్యం ద్వారా మేలు జరిగేదన్నారు. మండలంలో పంటలు నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారానే వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. కామారెడ్డి జిల్లాలో బీజేపీ పార్టీ అన్ని మండలాల్లో గ్రామ, గ్రామాన పటిష్టంగా ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల అత్యధిక స్థానాలు గెలుపొందెందుకు తీవ్ర కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు హన్మండ్లు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కిషన్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్, మండల ఎస్టీ విభాగం అధ్యక్షుడు దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం మధ్యలో నుండి వైన్ షాపును తొలగించాలి

**- తహాశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రం గోపాల్ పేట్ గ్రామంలో నివాస గృహాల మధ్యలో కొనసాగుతున్న మద్యం దుకాణాన్ని తొలగించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ శ్రీనివాస్ రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని చీనూర్ గ్రామానికి వెళ్లే దారిలో నివాస గృహాల మధ్యన కొనసాగుతున్న వైన్ షాప్ తో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. మద్యం దుకాణంలోని పరిమిట్ రూంలో మద్యం ప్రియులు మద్యం సేవించి నివాస గృహాల సమీపంలోనే మూత్ర విసర్జన చేస్తుండడంతో మురికి వాసన భరించలేకపోతున్నామన్నారు. అంతేకాకుండా మద్యం దుకాణం ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో సాయంత్రం వేళ పొలం పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్న సమయంలో మద్యం ప్రియులు మహిళలకు, వృద్ధులకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులకు దారి ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు అతిగా మద్యం సేవించి మతి తప్పి ఇళ్ల సమీపంలోనే రోడ్డుపై పడిపోయి నిద్రిస్తున్నారని, వారిని చూసి పిల్లలు మహిళలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. గ్రామం మధ్యలో మద్యం దుకాణంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న దృశ్య ఉన్నతాధికారులు స్పందించి నివాస గృహాల మధ్యలో కొనసాగుతున్న మద్యం దుకాణాన్ని తొలగించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎండి. ఫరీద్, హనుమంత్ రెడ్డి, మచ్చేందర్ గౌడ్, లక్ష్మీ కాంతం, సాయిలు, సంగమేశ్వర్, సాజిద్, భూమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజెఐ గవాయ్ పై మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- CPM జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాజ్యాంగ బద్ధమైన న్యాయవాద వృత్తిలో ఉన్న ఒకలాయర్ గౌరవ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సీజెఐ గవాయ్ పై చెప్పుతో దాడికి యత్నించడం సిగ్గుచేటని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్నాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. రాజ్యాంగం అంబేద్కర్ చిల్లర ప్రజలను నెత్తికెక్కించుకున్నావని అంటూ ప్రధాన న్యాయ మూర్తిని ఉద్దేశించి మాట్లాడటం చూస్తుంటే ఆ లాయర్ ఎంత ఉన్మాదిలా మారాడో తెలుస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పై స్పందించాలని ప్రధానన్యాయ మూర్తిపై చెప్పు తో దాడికి పాల్పడినట లాయర్ ను న్యాయవాద వృత్తినుండి శాశ్వతంగా తొలగించాలని,దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయ మూర్తిగారి పై దాడిచేయడం అంటే, దేశ న్యాయ వ్యవస్థ పై,



ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లే అని అన్నారు. ఈ సంఘటన దేశంలోని షెడ్యూల్ కులాల మనోభావాలను ఎంత గానో గాయ పరుస్తుంది అని అన్నారు. తక్షణమే బీజేపీ ప్రభుత్వం... చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య- నవీపేట్**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బినోల పరిధిలో గల బినోల, నిజాంపూర్ గ్రామాలలో సోమవారం పర్సన్ ఇన్చార్జిగా కొనసాగుతున్న అసిస్టెంట్ రిజిస్టర్ అనుపాల రవీందర్, రైతులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు పండించిన పంటలను కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలు ఏ గ్రేడ్ రకానికి 2389, సాధారణ రకానికి 2369 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధరను నిర్ణయించిందని తెలిపారు. వరి ధాన్యం యొక్క తేమ శాతం 17 ఉండే విధంగా రైతులు చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా రైతులు నాణ్యత పరిమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో రమేష్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ సమక్షంలో బిజెపిలో చేరిక

**సూర్య రెంజల్**



నిజామాబాద్ పార్లమెంట్ ధర్మపురి అరవింద్ సమక్షంలో రెంజల్ మండలానికి చెందిన పలువురు బిజెపిలో చేరినట్లు బిజెపి మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ తెలిపారు. సోమవారం హైదరాబాదులోని ఎంపీ అరవింద్ నివాసంలో కళ్యాపూర్ మాజీ సర్పంచ్,ఎంపీటీసీ మైని మోహన్ తోపాటు, బోర్గం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, సాయ రెడ్డిలు ఎంపీ సమక్షంలో బిజెపి కండువా కప్పుకొని పార్టీలో చేరారు. బిజెపి పార్టీ, భారత ప్రధానమంత్రి మోదీ చేపడుతున్నటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, నిజామాబాద్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎంపీ నాయకత్వాన్ని బలపరిచేందుకు పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, మండల ఎన్నికల ఇంచార్జ్ కుర్రోళ్ళ శ్రీధర్, బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యక్షులు చుంచుల ప్రసాద్, నాగరాజు,గంగా దాస్, అనిల్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశం

**సూర్య కమ్మర్ పల్లి**



మండల కేంద్రంలో సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి అధ్యక్షతన బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే ఆసక్తి ఉన్న ఆశావాహుల వివరాల సేకరణ కోసం ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అన్ని గ్రామాల కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఆయా గ్రామాలలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ అభ్యర్థులను నిర్ణయించడం జరుగుతుందన్నారు.గ్రామాల వారీగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న అభ్యర్థుల జాబితాను రూపొందించినట్లు వివరించారు. ఎంపిక చేసిన ఆశావాహుల జాబితాను అధిష్టానానికి పంపడం జరిగిందన్నారు. ఆశావాహుల పూర్తి వివరాలను పరిశీలించి గెలుపు అవకాశాలున్న అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.